# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 113 శనివారం 31-01-2026 పేజీలు : 4 వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## చివరి రోజు సందర్భంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ స్వీకరణ చివరి రోజు సందర్భంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు ఉ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్.

క్రైమ్ కాంటాక్ట్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా:-

మహబూబ్‌నగర్ జిల్లా మున్సిపల్ ఎన్నికల చివరి రోజు నామినేషన్ దాఖలు సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ శుక్రవారం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, అభ్యర్థులు, నాయకులు మరియు వారి అనుచరులు నిబంధనలకు లోబడి వ్యవహరించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద గుంపులు గుమికూడకుండా చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

నామినేషన్ ప్రక్రియ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట అదనపు బలగాలను మోహరించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన జిల్లా ఎస్పీ, జిల్లా వ్యాప్తంగా పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

## నేటితో ముగియనున్న.. నామినేషన్ ప్రక్రియ గడువు...







చివరి రోజు నామినేషన్ దాఖలు చేసిన ఇందిరా నగర్ కాలనీ 21వ వార్డు అభ్యర్థి మబ్బు రామరాజు...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-

శుక్రవారం ఉదయం కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన 21వ వార్డు వార్డ్ మెంబర్ గా నామినేషన్ దాఖలు చేయడానికి ముందు రామరాజు తమ తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకొని. 15వ వార్డు అభ్యర్థి మరియు ఇంద్రనగర్ కాలనీ వాసులకు కండువాతో సన్మానం చేసిన అనంతరం బైకులపై ర్యాలీగా వెళ్లి. కల్వకుర్తి పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులకు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్. ఆనంద్ . వంశీ యాదవ్. కాంగ్రెస్ పార్టీ 21వ వార్డు అభ్యర్థి రామరాజను బలపరిచారు. ఈ నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్న ఇందిరానగర్ కాలనీ చెందిన 21వ వార్డు సభ్యులు .పోలే ప్రవీణ్. శ్రీనివాస్ యాదవ్. ఆనంద్ . వంశీ యాదవ్. శ్రీను. రామకృష్ణ .శివ. గాంధీ. మహేష్. కుల మతాలకు అతీతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 31వ వార్డు నుంచి నామినేషన్ దాఖలు చేసిన మాజీ సర్పంచ్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు



మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి ల ఆశీస్సులతో విజయం సాధిస్తా - కుసుమ బాబు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 30 ( జిల్లా బ్యూరో )

కోదాడ మాజీ సర్పంచ్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు మునిసిపల్ ఎన్నికల్లో 31వ వార్డు నుంచి నామినేషన్ దాఖలు చేసి ఎన్నికల బరిలోకి దిగారు. గ్రామ పాలనలో తనకున్న అనుభవం, ప్రజాసేవ నేపథ్యం ఆధారంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిల ఆశీస్సులు, మద్దతుతోనే తాను ఈ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నట్లు యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు తెలిపారు. గతంలో సర్పంచ్‌గా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలే తనకు ప్రధాన బలమని ఆమె అన్నారు.31వ వార్డులో ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహనతో, పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆమె పేర్కొన్నారు. స్థానిక ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, మద్దతుతో ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తానన్న ధీమాను ఆమె వ్యక్తం చేశారు. కాగా నామినేషన్ కు ముందు ఆమె దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఐదవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా బొల్లి శెట్టి రాము నామినేషన్ దాఖలు.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 30 ( జిల్లా బ్యూరో)

మున్సిపల్ ఎన్నికల్లో కోదాడ మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డుకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా బొల్లి శెట్టి రాము శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అంతకంటే ముందు శ్రీరంగాపురం ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా బొలిశెట్టి రాము మాట్లాడుతూ ఐదోవ వార్డు ను అభివృద్ధి , ప్రజలకుసేవ చేసేందుకు ఎన్నికల్లో మీ ముందుకు వస్తున్నానని పెద్ద మనసుతో ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రార్థిస్తున్నాననీ తెలిపారు. ఐదోవ వార్డులో అనేక మౌలిక సదుపాయాల విద్యుత్ వీధిదీపాలు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ , సీసీరోడ్లు, వార్డు పరిశుభ్రత పరిష్కారానికి అధికారుల సహాయ సహకారాలతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదోవ వార్డు కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం





క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 30 ( జిల్లా బ్యూరో)

తేదీ. 30-01-2026

స్థానిక కె.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ పట్టణ డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వి.అమర్ కుమార్ గారు హాజరయ్యి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, బాక్టీరియా ద్వారా వ్యాపిస్తుంది అని శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, కాళ్ల చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తలకు ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే వారిని గుర్తించి నిర్ధారణ అయినట్లయితే వారికి యం. డి. టి. చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలపడం జరిగింది. ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించే సమయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా.హదసరాణి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవగాహనతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.చందా అప్పారావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.నందిగామ నిర్మలకుమారి, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. తదుపరి ఆరోగ్య సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారా మెడికల్ సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్ , సీనియర్ అసిస్టెంట్ సునీల్ పాల్గొన్నారు.

## 11వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దొడ్డిగర్ల గీత నామినేషన్ దాఖల్.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 30 ( జిల్లా బ్యూరో)

మున్సిపాలిటీ సాధారణ ఎన్నికలలో బాగంగా 11వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దొడ్డిగర్ల గీత సత్యప్రసాద్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేసినారు. సందర్భంగా గీతా మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సహాయ సహకారాలతో 11వ వార్డులో పోటీ చేస్తున్నారని తెలిపారు. గత మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమిపాలైనానని తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి వార్డులో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి వార్డు ప్రజల కష్టనష్టాలలో తోడున్నాను అందువలన ఈ వార్డుపై నాకు పూర్తిగా అవగాహన ఉన్నదని వార్డు ప్రజలు నాకు మాట ఇచ్చిన తర్వాతనే నామినేషన్ దాఖలు చేశానని తెలిపారు. ప్రజలు నన్ను ఆదరిస్తే వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సహకారంతో కోదాడ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ 25 నుండి 30 వార్డులలో ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో ఆనంతు సైదయ్య, దేవపంగు చిన్న శంబయ్య, మంద వెంకటప్పయ్య, దాసరి జయ సూర్య, మద్దెల వెంకయ్య,గుజ్జ బాబు, బీముడు, హుస్సేన్, వేముల వీరబాబు గౌడ్, పరశురాం యాదవ్, కే వెంకటేశ్వర్లు, కోటి, రవి, కిషోర్, డి రవి, లాజర్, రత్తయ్య, దేవపంగు అభి తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగిన బార్ కౌన్సిల్ ఎన్నికల ఓటింగ్.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 30 ( జిల్లా బ్యూరో )

తెలంగాణ బార్ కౌన్సిల్ కు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా కోదాడ పోలింగ్ కేంద్రం నెం.69లో ముమ్మరంగా పోలింగ్ కొనసాగింది. పోలింగ్ కేంద్రం నెం.69 కు ఎన్నికల ప్రధాన రిటర్నింగ్ ఆఫీసర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సహాయ పోలింగ్ అధికారులు గా రామిశెట్టి రామకృష్ణ, సాధు శరత్ బాబు,యడ్లపల్లి వెంకటేశ్వరరావులను తెలంగాణ బార్ కౌన్సిల్ నియమించారు. ఈ ఎన్నికల కు ఎన్నికల పరిశీలకులు గా మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్, సహాయకులు గా షేక్ మోసిన్ అలీ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధాన పోలింగ్ అధికారి లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులు 115మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా 23స్థానాల కోసం 203 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా కోదాడ కోర్టులో ఉన్న 117 మంది ఓటర్ల లో 115 మంది తమ ప్రాధాన్యత లు ఇస్తూ ఓటు వేశారన్నారు. పోలింగ్ కేంద్రం, ఇతర ఏర్పాట్లను బార్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. బార్ కౌన్సిల్ కు పోటీ చేస్తున్న అభ్యర్థుల తరుపున న్యాయవాదులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బార్ కౌన్సిల్ అభ్యర్థి సాముల రాంరెడ్డి తన ఓటింగ్ సరళిని తెలుసుకునేందునకు వచ్చి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, కోదూరు వెంకటేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు సుధాకర్ రెడ్డి, రాధాకృష్ణ మూర్తి, మేకల వెంకట్రావు, దేవబత్తిని నాగార్జున రావు, పాలేటి నాగేశ్వరరావు, కొండల్ రెడ్డి, ఎంవిఎస్ శాస్త్రి, రంజాన్ పాషా, సిలివేరు వెంకటేశ్వర్లు, సంపేట సుధాకర్, వాసు, కెవిఎన్ ప్రసాద్, షేక్ హుస్సేన్, సామా నవీన్, ఎస్వి చలం, కె మురళి, షేక్ నయిమ్, ధనలక్ష్మి, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 33వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ గా పిట్టల భాగ్యమ్మ నామినేషన్ దాఖలు



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 30 ( జిల్లా బ్యూరో )

కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పరిధిలోన 33 వ వార్డు టిఆర్ఎస్ కౌన్సిలర్ గా పిట్టల భాగ్యమ్మ శుక్రవారం ఆమె నివాస గృహం నుండి పార్టీ శ్రేణులు అభిమానులు మధ్య నామినేషన్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ వేశారు ఈ సందర్భంగా పిట్టల భాగ్యమ్మ మాట్లాడుతూ 33 వ వార్డు ను అభివృద్ధి , ప్రజలకుసేవ చేసేందుకు ఎన్నికల్లో మీ ముందుకు వస్తున్నానని పెద్ద మనసుతో ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రార్థిస్తున్నాననీ తెలిపారు 33 వార్డులో అనేక మౌలిక సదుపాయాల విద్యుత్ వీధిదీపాలు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ , సీసీరోడ్లు, వార్డు పరిశుభ్రత పరిష్కారానికి అధికారుల పూర్తి సహకారాలతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో 33 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా అమలు చేయాలి



వ్యా.కా.సం. నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ జనవరి 30

యూపీఏ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడం కోసం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని గంట వారి గూడెం గ్రామంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిరాంజీ బిల్లు రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నదని, గత ప్రభుత్వాలు చేసిన అన్ని చట్టాలు తిరగతోడుతున్నదని బ్రిటీష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు రద్దుచేసి వారి స్థానంలో నాలుగు కోడ్ లను తీసుకువచ్చిందని గతంలో లాగే జాబ్ కార్డ్ ఉన్నవారికి రెండు వందల రోజులు పని కల్పించి రోజుకు 700 రూపాయల వేతనం ఇవ్వాలని ఇప్పుడు తెచ్చిన కొత్త చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వం 40% భరించాల్సి వస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం 10% కూడా భరించే పరిస్థితులు లేనందున తక్షణమే ధీ రాంజీ చట్టాల్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో రాముడి పేరు జొప్పించాలని వెకిలితనం కనిపిస్తుందని రాముడు గుడి కట్టకమందు 33 పార్లమెంట్ స్థానాలు ఉన్న బిజెపికి రాముడు గుడి కట్టిన తర్వాత 60 ఎంపీ స్థానాలు కోల్పోయి 240 స్థానాలకు పరిమితం అయ్యారని సాక్షాత్తు అయోధ్యలో బిజెపి ఓడిపోయిన విషయాన్ని బిజెపి పార్టీ నేతలు గమనించాలని తెలియజేశారు ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలక రాజు శ్రీను, సోమ గాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ దిన్నె పాఠశాలకు జామెట్రీ బాక్సుల బహుకరణ




క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ జనవరి 30

నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ ది న్నె గ్రామానికి చెందిన ఏర్పుల సోమయ్య కుమారుడు ఏర్పుల సైదులు, శైలజ దంపతులు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె పదవ తరగతి విద్యార్థులకు సుమారు 4000 రూపాయల ఖరీదు చేసే జామెట్రీ బాక్సుల సామాగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ అభ్యర్థులను గెలిపించండి



సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా నాయకురాలు కొత్తపల్లి రేణుక

క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ జనవరి 30

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నేరేడుచర్ల మున్సిపాలిటీలో పోటీల్లో నిలుస్తున్నారు. ప్రజలు మాస్ లైన్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అభ్యర్థులు స్వచ్ఛందంగా ఈసారి నేరేడుచర్ల మున్సిపాలిటీలో 9 వార్డులలో పోటీ చేశారు. వీరిలో పల్లన్న, హుస్సేన్, లక్ష్మి, పావని, సైదులు తదితరులు పోటీ చేశారు. వీరంతా గత ఆరు సంవత్సరాల నుంచి పేదల గుడిసెల కోసం మరియు ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటాలు చేస్తూ ప్రజా పోరాటాలే శ్వాసగా జీవిస్తున్నారని, వీరు గెలుపు ప్రజా గెలుపని వీరు గెలిస్తే ఆ వార్డులలో ప్రజల అవసరాలతో పాటు వార్డు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలు ఎలాంటి తాయిలాలకు ఆశపడకుండా విప్లవ పార్టీ అభ్యర్థులైన మాస్ లైన్ ను బలపరుస్తూ మా కామ్రేడ్లను గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానని అన్నారు. రెండో వార్డ్ అభ్యర్థిగా దేవుళ్ళ సుమలత, మూడో వార్డు అభ్యర్థిగా సయ్యద్ హుస్సేన్, ఐదవ వార్డు అభ్యర్థిగా ఉబ్బపల్లి సైదులు, ఆరో వార్డు అభ్యర్థిగా వాస కరుణాకర్, 8వ వార్డు అభ్యర్థిగా వేమునూరు పావని, 13వ వార్డు అభ్యర్థిగా సిరికొండ శ్యామల, 14వ వార్డ్ అభ్యర్థిగా చందన బోయిన లక్ష్మి, 15 వార్డు అభ్యర్థిగా వాసపల్లయ్య నామినేషన్ వేయడం జరిగింది.

# స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, దొరకుంట. జనవరి 30 ( జిల్లా బ్యూరో )

మాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో స్పర్శ్ కుష్టు వ్యాధి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దొరకుంట సర్పంచ్ పాలకి సురేష్ అన్నారు. మండల పరిధిలోని ద్వారకుంట గ్రామపంచాయతీలో స్పర్శ్ కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మీనా కుమారి పాల్గొని మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, బాక్టీరియా ద్వారా వ్యాపిస్తుంది అని శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తలకు ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే వారిని గుర్తించి నిర్ధారణ అయినట్లయితే వారికి ఎండిటి చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలపడం జరిగింది. ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించే సమయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏసోబు, ముంద్ర సుబ్బారావు, అహ్మద్, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో డబుల్ బెడ్రూం ఇళ్లు..




తెలంగాణ రాష్ట్రంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేందుకు రేవత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డబుల్ బెడ్రూంలకు సంబంధించి ప్రాజెక్టులు ఇప్పటి వరకు వివిధ ఇంజనీరింగ్ శాఖల పర్యవేక్షణలో ఉండగా.. ఇకపై తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ పరిధిలోకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గృహ నిర్మాణ శాఖ విడుదల చేసిన జీవో నంబర్ 5 ప్రకారం.. జిల్లాల్లోని ప్రాజెక్టులను కలెక్టర్లు, హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ కమిషనర్ సమన్వయం చేస్తూ హౌసింగ్ కార్పొరేషన్‌కు అప్పగించాలి. నిరుపేదల ఇంటి కల సాకారం చేసే క్రమంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ బాధ్యతలు ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో సాగుతున్న విషయం తెలిసిందే. అయితే ఇకపై ఈ బాధ్యతలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చింది. అంటే మొత్తం ప్రాజెక్టులను తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ పరిధిలోకి బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. గతంలో రోడ్లు, భవనాల శాఖ.. పంచాయతీ రాజ్ వంటి శాఖలు వేర్వేరుగా ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించేవి. దీనివల్ల నిధుల విడుదల, నిర్మాణాల అప్‌డేట్, ఇంటికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో సమన్వయ లోపం ఏర్పడేది. అందుకే ప్రభుత్వం వీటిని అన్నింటిని ఒకే గొడుగు కిందకు తెచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇకపై తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మాత్రమే ఈ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి.. లబ్ధిదారులకు అప్పగించే ప్రక్రియను పర్యవేక్షిస్తుంది. ఈమేరకు గృహ నిర్మాణ శాఖ ముఖ్య కార్యదర్శి జీవో నంబర్ 5ను విడుదల చేశారు. జిల్లాల్లో ఉన్న ప్రాజెక్టులను ప్రస్తుత కాంట్రాక్ట్ ఏజెన్సీల నుండి హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లకు బదిలీ చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ పరిధిలో ఈ బాధ్యతను జీహెచ్ఎంసీ కమిషనర్‌కు అప్పగించారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాల వల్ల ఇప్పటికే నిలిచిపోయిన చాలా వరకు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. నిర్మాణం చివరి దశలో ఉండి.. చిన్న చిన్న పనుల వల్ల ఆగిపోయిన ఇళ్లకు వెంటనే నిధులు విడుదల చేసి పూర్తి చేయడంపై హౌసింగ్ కార్పొరేషన్ దృష్టి సారిస్తుంది. ఇళ్ల కేటాయింపులో గత ఏడాది మార్చిలో విడుదల చేసిన మార్గదర్శకాలను (జీవో నంబర్ 33) కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనివల్ల రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలకు ఇళ్లు దక్కే అవకాశం ఉంటుంది. డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పూర్తయ్యాయి. అక్కడ కనీసం విద్యుత్, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు లేక పోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. ఇప్పుడు ఆ బాధ్యత అంతా ఒకే గొడుగు కందకు రావడంతో మౌలిక వసతుల కల్పన సులభతరం కానుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో వేలాది మంది పేద కుటుంబాలు తమ కొత్త ఇంట్లోకి అడుగుపెట్టే సమయం దగ్గర పడింది. ఇళ్ల నిర్మాణం పూర్తి , బదిలీ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు అందాయి.

# మౌనం వీడుతారో లేదా రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలకు వస్తారో ఉత్తమ్ దంపతులు తేల్చుకోవాలి.


ఎమ్మార్పీఎస్ అధినేత ' పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మునగాల మండల కేంద్రం. జనవరి 30 ( జిల్లా బ్యూరో)

కర్ల రాజేష్ మరణానికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని ఉత్తమ్ దంపతులే కాపాడుతున్నారని, గత 60 రోజులుగా మాదిగ జాతి న్యాయం కోసం పోరాటం చేస్తుంటే వారు మౌనంగా ఉంటున్నారని, వారికి దమ్ముంటే కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటన మీద మౌనం వీడాలని లేకుంటే రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలకు రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు "పద్మశ్రీ' మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. 28-01-2026 నాడు మునగాల మండల కేంద్రంలో కర్ల రాజేష్ సంతాప సభను ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు మండల అధ్యక్షులు కనకయ్య మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన మంద కృష్ణ మాదిగ గారు మాట్లాడుతూ " కర్ల రాజేష్ మృతికి నూటికి నూరుశాతం పోలీసులే కారణం. అందుకు తగిన సాక్ష్యాలు మా దగ్గర ఉన్నాయని అన్ని విధాలుగా నిరూపిస్తామని అన్నారు. ఈ వాదనతో గత 60 రోజులుగా పోరాటం చేస్తున్నా కనీసం పోలీసుల నుండి ఏ సమాధానం లేదని అన్నారు. రాజేష్ ను చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకొని, చట్టవిరుద్ధంగా తీవ్రంగా చిత్రహింసలు పెట్టారని ఆ కారణంగానే ఆరోగ్యం పూర్తిగా క్షీణించి చనిపోయాడని అన్నారు. అందువల్ల రాజేష్ మృతికి ప్రధాన కారకులు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ ప్రతాప లింగం అని అన్నారు. అందుకే వాళ్ళను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం చేస్తున్నామని అన్నారు. అయితే కోదాడ రూరల్ సిఐ ప్రతాప్ లింగంను సస్పెండ్ చేసిన పోలీసు ఉన్నతాధికారులు ప్రధాన కారకుడైన ఎస్ఐ సురేష్ రెడ్డిని మాత్రం సస్పెండ్ చేయడం లేదని అన్నారు. సురేష్ రెడ్డిని కాపాడుతున్నది మంత్రివర్యులు ఉత్తమ్ దంపతులే అని అన్నారు. గత ఎన్నికల్లో 70% మాదిగలు ఉత్తమ్ దంపతులకు ఓట్లు వేసి వారి గెలుపుకు సహకరించారని అన్నారు. కానీ మాదిగ బిడ్డను పోలీసులు



చంపితే, చంపిన పోలిసులను కాపాడుతూ ఉత్తమ్ దంపతులు మాదిగ జాతికి అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికి ఉత్తమ్ దంపతులు ఈ లాకప్ డెత్ మీద నోరు విప్పడం లేదని అన్నారు. వారికి దమ్ముంటే మౌనం అయినా వీడాలి లేదా రాజీనామా చేసి అయినా మళ్ళీ ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. ఇది లాకప్ డెత్ కాకుంటే కాదని పోలిసు శాఖ బహిరంగంగా ప్రకటించాలని, ఒకవేళ లాకప్ డెత్ అని భావిస్తూ అందుకు కారకులైన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని అన్నారు. కానీ నేటికీ పోలీసు శాఖ నుండి ఏ సమాధానం లేదని అన్నారు. రాష్ట్ర డీజీపీ గారికి చిత్తశుద్ధి ఉంటే రాజేష్ లాకప్ డెత్ మీద ' సిట్ ' ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ చేత లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ సంస్థ ద్వారా విచారణ జరిపిన కర్ల రాజేష్ ను పోలీసుల చిత్రహింసల వల్ల చనిపోయాడని నిరూపిస్టామని అన్నారు. ఇప్పటి వరకు దేశంలో జరిగిన ఏ లాకప్ డెత్ కేసులో కూడా పోలీసులకు శిక్షలు పడేలేదని , పోలీసులు తమ శక్తితో అన్ని వ్యవస్థలను ప్రభావితం చేసి సాక్ష్యాలను కనుమరుగు చేస్తారని రంగనాథ్ మిశ్రా కమిషన్ స్పష్టంగా చెప్పిందని అందుకు అనుగుణంగానే కర్ల రాకేష్ లాకప్ డెత్ కేసులో కూడా సాక్ష్యాలు కనుమరుగు చేయడానికి అన్ని ప్రయత్నాలు పోలీసులు చేస్తున్నారని అన్నారు. అయినా ప్రతి రోజు ఎమ్మార్పీఎస్ సాక్ష్యాలు వెలికి తీస్తుందని అన్నారు. కర్ల రాజేష్ మృతికి కారకులైన పోలీసుల మీద చర్యలు తీసుకునేంత వరకు పోరాటం ఆగదని అన్నారు. ఫిబ్రవరి 5 న ఛలో సూర్యాపేట పిలుపునిస్తున్నమని , మాదిగ మరియు ఇతర సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి -( ఎమ్మార్పీఎస్)

ఏపూరి రాజు మాదిగ

ఎం ఎస్ పి సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి.

# కేసీఆర్‌కు మరోసారి నోటీసులు జారీ..

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కీలక దశకు చేరుకుంది. ఇప్పటికే ఈ కేసులో హరీశ్ రావు, కేటీఆర్, సంతోష్ రావులను విచారించిన సిట్ అధికారులు తాజాగా తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌ను విచారించేందుకు నోటీసులు జారీ చేశారు. రెండు రోజుల క్రితం సిట్ అధికారులు నోటీసు ఇవ్వగా.. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఉండటంతో వాయిదా వేయాలని కేసీఆర్ వేడుకోవడంతో దానిని వాయిదా వేశారు. ఈసారి ఎలాంటి మినహాయింపులు ఉండవని.. కచ్చితంగా ఫిబ్రవరి 1వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణలో పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అయితే ఈ వ్యవహారం కీలక దశకు చేరుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా మొన్న తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే కొన్ని కారణాల వల్ల విచారణ వాయిదా పడింది. సిట్ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. శుక్రవారం రాత్రి బంజారాహిల్స్‌లోని ఆయన నందినగర్ నివాసానికి వెళ్లిన అధికారులు, అక్కడ ఎవరూ అందుబాటులో లేకపోవడంతో గోడకు నోటీసులు అంటించి వెళ్లారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో తమను విచారించాలని కేసీఆర్ చేసిన విజ్ఞప్తిని అధికారులు తిరస్కరించారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉండాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణ ఉంటుందని పేర్కొన్నారు. అసెంబ్లీ రికార్డుల్లో కేసీఆర్ అధికారిక నివాసం నందినగర్‌గానే ఉందని.. ఎన్నికల అఫిడవిట్‌లో కూడా అదే పేర్కొన్నారని.. అందుకే అక్కడ మాత్రమే విచారణ జరుపుతామని అధికారులు తేల్చి చెప్పారు.

### ఫామ్‌హౌస్‌కు తరలించడం సాధ్యం కాదు..

ఈ కేసులో ఉపయోగించే సున్నితమైన ఎలక్ట్రానిక్ పరికరాలు, భౌతిక ఆధారాలను ఫామ్‌హౌస్‌కు తరలించడం సాధ్యం కాదని అధికారులు వెల్లడించారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మొదటి సారి ఇచ్చిన మినహాయింపు ఇకపై ఉండవని స్పష్టం చేశారు. ఈసారి విచారణకు హాజరుకావాల్సిందేనని ఏసీపీ స్థాయి అధికారి స్పష్టం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే బీఆర్ఎస్ కీలక నేతలు కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులను సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించిన సంగతి తెలిసిందే. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారవేత్తల ఫోన్లను చట్టవిరుద్ధంగా ట్యాపింగ్ చేశారనే ఆరోపణలపై ఈ విచారణ జరుగుతోంది. కేసీఆర్ విచారణ ముగిసిన వెంటనే.. ఇక సిట్ అధికారులు కోర్టులో తుది ఛార్జిషీట్ దాఖలు చేయనున్నారు. సెక్షన్ 160 సీఆర్పీసీ కింద జారీ చేసిన ఈ నోటీసులు చట్టబద్ధమైనవని.. వయసు దృష్ట్యా ఆయన ఇంటి వద్దే విచారించే వెసులుబాటు కల్పించామని పోలీసులు తెలిపారు.




# ఆర్‌సీబీ రికార్డు విజయం




ాత్రి (జనవరి 29, 2026) వడోదరలోని బీసీఏ స్టేడియంలో జరిగిన మహిళా ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు అద్భుత ప్రదర్శనతో యూపీ వారియర్స్‌ను 8 తేడాతో మట్టికరిపించి నేరుగా ఫైనల్‌కు చేరుకుంది. టాస్ గెలిచిన ఆర్‌సీబీ కెప్టెన్ స్మృతి మంధాన త బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన యూపీ వారియర్స్‌కు ఓపెనర్లు దీప్తి శర్మ (55), మెగ్ ంగ్ (41) తొలి వికెట్‌కు 74 పరుగుల బలమైన భాగస్వామ్యాన్ని అందించి శుభారంభం చేశారు. తే, ఆర్‌సీబీ బౌలర్ నాడిన్ డి క్లెర్క్ (4/22) తన స్పెల్‌తో యూపీ బ్యాటింగ్ లైనప్‌ను కోలుకోలేని తీయడంతో, ఒక దశలో భారీ స్కోరు సాధించేలా కనిపించిన యూపీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల ుకి కేవలం 143 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ క్రమంలో నాడిన్ డి క్లెర్క్ అత్యధిక తో 'పర్పుల్ క్యాప్'ను దక్కించుకోగా, గ్రేస్ హారిస్ కూడా బంతితో మెరిసి 2 కీలక వికెట్లు ట్టింది. అనంతరం 144 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీకి ఓపెనర్లు గ్రేస్ హారిస్, మంధాన ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. గ్రేస్ హారిస్ కేవలం 37 బంతుల్లో 13 ఫోర్లు, 2 తో 75 పరుగులు చేసి విధ్వంసం సృష్టించగా, ఆమెకు తోడుగా స్మృతి మంధాన (54లి) క్లాస్ ంగ్స్‌తో అజేయ అర్ధశతకాన్ని నమోదు చేసింది. వీరిద్దరూ కలిసి కేవలం 55 బంతుల్లోనే 108 ుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి మ్యాచ్‌ను ఏకపక్షం చేశారు. ఫలితంగా ఆర్‌సీబీ కేవలం 13.1 లోనే 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న గ్రేస్ హారిస్ ర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అందుకుంది. ఈ ఘనవిజయంతో ఆర్‌సీబీ 12 పాయింట్లతో టేబుల్ ాగా నిలిచి ఫైనల్ బెర్తును ఖరారు చేసుకోగా, యూపీ వారియర్స్ ప్లేఆఫ్స్ రేసు నుండి దాదాపు ంచింది. ఆర్‌సీబీ అభిమానులు తమ జట్టు వరుసగా రెండో ఏడాది కూడా ఫైనల్‌కు చేరడంతో రాల్లో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ మరియు ఫీల్డింగ్ ఇలా అన్ని విభాగాల్లోనూ ఆర్‌సీబీ ర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించి తమ టైటిల్ ఫేవరెట్ హోదాను చాటుకుంది. గత రాత్రి జరిగిన ఈ త పోరు కేవలం ఒక విజయానికి మాత్రమే పరిమితం కాకుండా, మహిళా క్రికెట్‌లో ఆర్‌సీబీ త్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. మైదానంలోని వాతావరణం ఆది నుంచీ ఆర్‌సీబీకి ూలంగా ఉండటంతో, అభిమానుల కేరింతల మధ్య క్రీడాకారిణులు రెట్టింపు ఉత్సాహంతో ఆడారు. పీ వారియర్స్ ఇన్నింగ్స్ మధ్యలో తడబడటం ఆ జట్టు వ్యూహాల లోపాన్ని ఎత్తిచూపగా, దానిని వంతంగా వినియోగించుకున్న బెంగళూరు ఫీల్డర్లు పరుగులను నియంత్రించడంలో అద్భుతమైన కుదనాన్ని ప్రదర్శించారు. ముఖ్యంగా బౌండరీ లైన్ వద్ద సోఫీ డివైన్ చేసిన డైవింగ్ క్యాచ్ మ్యాచ్‌కే ట్‌గా నిలిచిందని చెప్పవచ్చు. లక్ష్య ఛేదనలో గ్రేస్ హారిస్ బ్యాటింగ్ తీరు చూస్తుంటే, ఆమె బంతిని ైపు కావాలంటే అటువైపు మళ్లించే నైపుణ్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. పవర్ ప్లే సే సమయానికే జట్టు స్కోరు 70 దాటడంతో మ్యాచ్ ఫలితంపై అప్పుడే స్పష్టత వచ్చేసింది. యూపీ ్‌లో సోఫీ ఎకిల్‌స్టోన్ వంటి దిగ్గజాలు ఉన్నప్పటికీ, స్మృతి మంధాన తన సహజసిద్ధమైన కవర్ డ్రైవ్స్ ు పుల్ షాట్లతో వారి లయను దెబ్బతీసింది. స్టేడియంలోని ప్రతి మూలకు బంతిని పంపిస్తూ బోర్డును పరుగులు పెట్టించిన తీరు అమోఘం. ఈ విజయం తర్వాత పాయింట్ల పట్టికలో నెట్ ేట్ భారీగా పెరగడం ఆర్‌సీబీకి ఫైనల్‌లో మానసిక ధైర్యాన్ని ఇస్తుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత ంగ్ రూమ్‌లో ఆటగాళ్ల సంబరాలు మరియు కోచ్ లూక్ విలియమ్స్ వ్యూహాల పట్ల వ్యక్తం చేసిన ప్తి జట్టు ఐక్యతను చాటింది. ఈ ప్రదర్శన చూస్తుంటే ఈ ఏడాది కప్పు కొట్టడం ఆర్‌సీబీకి పెద్ద మీ కాదనిపిస్తోంది. యువ క్రీడాకారిణులు శ్రేయాంక పాటిల్ మరియు ఆశా శోభన కూడా తమ సహాయం అందిస్తూ సీనియర్లకు అండగా నిలవడం విశేషం. మిగిలిన జట్లు ఇప్పుడు ఆర్‌సీబీని ్కోవడానికి ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతేడాది ఛాంపియన్లుగా న స్ఫూర్తితో, ఈసారి కూడా అదే ఊపును కొనసాగిస్తూ వరుస విజయాలతో దూసుకుపోవడం ేనే హాట్ టాపిక్‌గా మారింది. ఈ విజయం తదుపరి మ్యాచ్‌లలో పాల్గొనే జట్లపై ఒత్తిడిని పెంచడమే ండా, స్టేడియానికి వచ్చే ప్రేక్షకుల సంఖ్యను కూడా భారీగా పెంచేలా ఉంది. మున్ముందు జరగబోయే ట్ పోరులో ఆర్‌సీబీ తన ప్రైమ్ ఫామ్‌ను ఇలాగే కొనసాగిస్తే, మరే ఇతర జట్టుకైనా వారిని ోవడం దాదాపు అసాధ్యం.



# టీ20 వరల్డ్‌కప్‌కు సుందర్ ఫిట్ అయితేనే ఆ ప్లాన్..




టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్ ఇంకా తేలలేదు. టీ20 వరల్డ్ కప్ 2026కు అతని అందుబాటుపై సందేహాలు నెలకొన్నాయి. ఫిబ్రవరి 4న ఫిట్‌నెస్ టెస్ట్ జరగనుంది. గాయం నుంచి కోలుకోవడానికి ఊహించిన దానికంటే ఎక్కువ సమయం పడుతుండటంతో, సెలెక్టర్లు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించారు. అతని ఫిట్‌నెస్ రిపోర్ట్ వరల్డ్ కప్ ప్లాన్స్‌పై కీలకం కానుంది. వాషింగ్టన్ సుందర్ అందుబాటులో లేకపోతే ఆ స్థానంలో రియాన్ పరాగ్‌ని తీసుకునే అవకాశం ఉంది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రాలేదు. టీ20 వరల్డ్ కప్ 2026కు ముందు అతని అందుబాటు సందేహంలోనే ఉండగా, ఫిబ్రవరి 4న బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ టెస్ట్ నిర్వహించనున్నారు. జనవరి 11న న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో వాషింగ్టన్ సుందర్ సైడ్ స్ట్రెయిన్‌కు గురయ్యాడు. అప్పట్లో గాయం తేలికపాటిదే అనుకున్నప్పటికీ, కోలుకోవడానికి ఊహించిన దానికంటే ఎక్కువ సమయం పడుతోంది. దీంతో వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌కు ముందే అతను ఫిట్ అవుతాడా లేదా అన్న దానిపై సెలెక్టర్లు వేచి చూస్తున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం ప్రకారం.. వాషింగ్టన్ ఫిట్‌నెస్‌పై అధికారిక మెడికల్ రిపోర్ట్ వచ్చే వరకు బ్యాకప్ ప్లాన్స్‌ను అమలు చేయకూడదని సెలక్షన్ కమిటీ నిర్ణయించింది. జనవరి 30 వరకు జట్టులో మార్పులు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ, టోర్నమెంట్ టెక్నికల్ కమిటీ ఆమోదిస్తే పోటీ మధ్యలో కూడా గాయపడిన ఆటగాడి స్థానంలో రీప్లేస్‌మెంట్‌ను తీసుకునే అవకాశం ఉంటుంది. భారత జట్టు ఫిబ్రవరి 3న ముంబైలో తొలి ట్రైనింగ్ సెషన్‌కు చేరుకోనుంది. ఫిబ్రవరి 4న దక్షిణాఫ్రికాతో జరిగే వార్మప్ మ్యాచ్‌కు ముందు వాషింగ్టన్ ఫిట్‌నెస్ టెస్ట్ ఫలితం కీలకంగా మారనుంది. సుందర్ గాయం గురించి బీసీసీఐ అధికారికంగా వివరాలు వెల్లడించకపోయినా, వాషింగ్టన్‌కు వెన్నెముక దగ్గర, పక్క భాగంలో మసిల్ టియర్ ఉన్నట్లు వర్గాలు చెబుతున్నాయి. ఈ గాయం సహజంగా మానాల్సి ఉండటంతో అతన్ని ఇంకా రిటర్న్ టు ప్లే ప్రక్రియలోకి తీసుకురాలేదని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. బుధవారం జరిగిన ప్రాక్టీస్‌లో వాషింగ్టన్ గట్టి డ్రిల్స్ చేయలేదని సమాచారం. అయితే తిలక్ వర్మ, రియాన్ పరాగ్ మాత్రం సిమ్యులేషన్ మ్యాచ్‌లో పాల్గొన్నారు. వాషింగ్టన్ స్థానంలో తిలక్ వర్మను అవసరమైతే జట్టులోకి తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే అక్షర్ పటేల్ ఈ సిరీస్‌లో ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడినా, జట్టు కాంబినేషన్ బాగానే ఉందని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. స్పిన్ ఆల్‌రౌండర్ లేకపోయినా సమతూకం బాగానే ఉన్నట్లు విశ్లేషిస్తున్నారు. రియాన్ పరాగ్‌ను వాషింగ్టన్‌కు ప్రత్యామ్నాయంగా పరిగణిస్తున్నారు. అయితే వాషింగ్టన్ సుందర్ టోర్నమెంట్ ఆఖరి దశలకు అయినా ఫిట్ అవుతాడన్న నమ్మకం ఉంటే, అతని కోసం జట్టు వేచి చూసే అవకాశముందని బోర్డు వర్గాలు సూచిస్తున్నాయి. అతని ఫిట్‌నెస్ టెస్ట్ ఫలితం వరల్డ్ కప్ ప్లాన్స్‌పై కీలక ప్రభావం చూపనుంది.

# రూ.9,000 కోట్ల బిడ్లతో రికార్డ్ డీల్!



ఐపీఎల్‌లో ఇకపై ట్రోఫీలే కాదు, ఫ్రాంచైజీల విలువ కూడా ముఖ్యమవుతోంది. రాజస్థాన్ రాయల్స్ ఇప్పుడు బిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరేందుకు సిద్ధమవుతోంది. అంతర్జాతీయ పెట్టుబడిదారుల ఆసక్తితో ఈ జట్టు విలువ రూ.9,000 కోట్లు దాటనుంది. ఈ పరిణామాలతో ఆర్సీబీ యజమానులు కూడా యాజమాన్య మార్పుపై ఆలోచిస్తున్నారట. ఐపీఎల్ చరిత్రలో ఇది ఓ కీలక ఘట్టం కానుంది. ఆర్సీబీకి జట్టు విలువ 2 బిలియన్ డాలర్ల వరకు వెళ్లే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఐపీఎల్‌లో ఇప్పటివరకు ట్రోఫీలే జట్ల గుర్తింపుగా ఉండేవి. ఇప్పుడు పరిస్థితి మారుతోంది. ఫ్రాంచైజీల విలువే ప్రధాన అంశంగా మారింది. ఈ క్రమంలో రాజస్థాన్ రాయల్స్ ఐపీఎల్ చరిత్రలోనే తొలి బిలియన్ డాలర్ ఫ్రాంచైజీగా మారే దశకు చేరుకుంది. జైపూర్ కేంద్రంగా ఉన్న రాజస్థాన్ రాయల్స్‌కు ప్రస్తుతం భారీ బిడ్లు వస్తున్నాయి. సమాచారం ప్రకారం, ఈ జట్టు విలువ 1.1 నుంచి 1.3 బిలియన్ డాలర్ల మధ్య ఉండే అవకాశముంది. భారత కరెన్సీలో ఇది సుమారు రూ.9,000 కోట్లకు పైగా. ఇప్పటివరకు ఐపీఎల్‌లో అత్యధిక ధర పలికిన ఫ్రాంచైజీగా లక్నో సూపర్ జెయింట్స్ ఉంది. ఆ జట్టును ఆర్పీఎస్‌జీ గ్రూప్ రూ.7,090 కోట్లకు కొనుగోలు చేసింది. ఇటీవలి సీజన్లలో రాజస్థాన్ రాయల్స్ మైదానంలో పెద్దగా రాణించకపోయినా, వ్యాపార పరంగా మాత్రం ఆ జట్టు విలువ పెరుగుతూనే ఉంది. అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఐపీఎల్‌పై చూపిస్తున్న ఆసక్తే దీనికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం ఎమర్జింగ్ మీడియా వెంచర్స్ వద్ద ఉంది. రెడ్‌బర్డ్ క్యాపిటల్ పార్ట్‌నర్స్, టైగర్ గ్లోబల్ కూడా భాగస్వాములుగా ఉన్నాయి. అమెరికన్ ఇన్వెస్టర్ కాల్ సోమాని సహా టైమ్స్ ఇంటర్నెట్, బ్లాక్‌స్టోన్, కార్లైల్ గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు ఈ డీల్‌పై ఆసక్తి చూపుతున్నాయి. ఈ విక్రయ ప్రక్రియను అంతర్జాతీయ సంస్థ రైన్ గ్రూప్ నిర్వహిస్తోంది. ఇదే సంస్థ గతంలో చెల్సీ, మాంచెస్టర్ యునైటెడ్ వంటి క్లబ్బుల విక్రయాలను కూడా పర్యవేక్షించింది. ఇప్పుడు ఈ పరిణామాల ప్రభావం మరో జట్టుపై పడుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కూడా యాజమాన్య మార్పుపై ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఆర్సీబీకి భారీ ఫ్యాన్ బేస్ ఉండటంతో, ఆ జట్టు విలువ 2 బిలియన్ డాలర్ల వరకు వెళ్లే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్‌కు వచ్చిన బిడ్లతో ఆర్సీబీ యజమానులు మార్కెట్‌ను పరీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. బ్లాక్‌స్టోన్, కార్లైల్ వంటి సంస్థలు రెండు జట్లపైనా ఆసక్తి చూపుతున్నాయన్న వార్తలు వినిపిస్తున్నాయి. మైదానంలో ఫలితాలు మారవచ్చు. కానీ ఐపీఎల్ ఫ్రాంచైజీల విలువ మాత్రం వేగంగా పెరుగుతోంది. రాజస్థాన్ రాయల్స్ డీల్ పూర్తయితే, ఐపీఎల్ వ్యాపార చరిత్రలో అది ఓ కీలక ఘట్టంగా నిలవనుంది.


# ఐసీసీకి ఆఫర్, పాకిస్తాన్ తప్పుకుంటే మేం రెడీ..



ఐసీసీ టీ - 20 వరల్డ్ కప్ 2026లో పాకిస్తాన్ పాల్గొనడంపై సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో ఐస్‌లాండ్ క్రికెట్ సరదాగా స్పందిస్తూ, పాకిస్తాన్ తప్పుకుంటే తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. ఈ సెటైరికల్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బంగ్లాదేశ్ నిర్ణయం నేపథ్యంలో పాకిస్తాన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. తుది నిర్ణయం కోసం క్రికెట్ ప్రపంచం ఎదురుచూస్తోంది. ఫిబ్రవరి 7 నుంచి టీ 20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. టీ20 వరల్డ్ కప్ 2026 విషయంలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) నిర్ణయం ఇంకా స్పష్టంగా రాకపోవడంతో, ఈ అంశంపై ఐస్లాండ్ క్రికెట్ సరదాగా చేసిన కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పాకిస్తాన్ టోర్నీ నుంచి తప్పుకుంటే తమ జట్టు రెడీగా ఉందంటూ ఐస్లాండ్ క్రికెట్ చేసిన పోస్ట్ క్రికెట్ అభిమానులను నవ్విస్తోంది. ఫిబ్రవరి 7 నుంచి టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుండగా, పాకిస్తాన్ పాల్గొనడంపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నక్వీ ఇప్పటికే ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశం తర్వాత శుక్రవారం లేదా వచ్చే సోమవారం తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉందని సమాచారం. ఇదే సమయంలో ఐస్లాండ్ క్రికెట్ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో సరదా పోస్ట్ చేసింది. "పాకిస్తాన్ త్వరగా నిర్ణయం తీసుకోవాలి. వాళ్లు ఫిబ్రవరి 2న టోర్నీ నుంచి తప్పుకుంటే, మేము వెంటనే బయల్దేరేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ కొలంబోకి సమయానికి చేరుకోవడం పెద్ద లాజిస్టిక్స్ సమస్యగా ఉంది. మా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌కు నిద్రే రాదు" అంటూ హాస్యంగా రాసింది. దీంతో పాటు ఐస్లాండ్ నుంచి కొలంబో వరకు ప్రయాణ వివరాల స్క్రీన్‌షాట్‌ను కూడా షేర్ చేసి, చివరి నిమిషంలో జట్టును పిలిస్తే వచ్చే సమస్యలను వ్యంగ్యంగా చూపించింది. ఈ పోస్ట్‌కు అభిమానుల నుంచి భారీ స్పందన వస్తోంది. ఈ వ్యవహారానికి నేపథ్యం బంగ్లాదేశ్ తీసుకున్న నిర్ణయం. భద్రతా కారణాలను చూపుతూ భారత్‌లో టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లు ఆడలేమని బంగ్లాదేశ్ స్పష్టం చేయడంతో, ఐసీసీ వారిని టోర్నీ నుంచి తొలగించి స్కాట్లాండ్‌ను జట్టులోకి తీసుకుంది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, బహిష్కరణ అంశాన్ని పరిశీలిస్తున్నట్టు ప్రకటించింది. అయితే, టోర్నీకి ఇంకా కొన్ని రోజులు మాత్రమే ఉండటంతో పాకిస్తాన్ తుది నిర్ణయం కోసం క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇదిలా ఉండగా, పాకిస్తాన్ తమ టీ20 వరల్డ్ కప్ జట్టును ఇప్పటికే ప్రకటించింది. ఆ జట్టు, ఆస్ట్రేలియాతో ఆడబోయే సిరీస్ జట్టుతో దాదాపు ఒకేలా ఉండటం గమనార్హం. పాకిస్తాన్ నిర్ణయం ఏదైనా కావొచ్చు, కానీ ఐస్లాండ్ క్రికెట్ చేసిన ఈ సరదా ఆఫర్ మాత్రం వరల్డ్ కప్ ముందర అభిమానులకు మంచి వినోదాన్ని అందించింది.




# 'వారణాసి' రిలీజ్ డేట్ ఇదేనా?



మహేష్ బాబు-రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న గ్లోబ్ ట్రాటింగ్ ప్రాజెక్ట్ 'వారణాసి'. ఈ సినిమా విడుదల తేదీపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వారణాసి నగరంలో కొన్ని హోర్డింగ్స్‌పై ఒక తేదీ దర్శనమివ్వడంతో, ఈ సినిమా విడుదల తేదీపై నెట్టింట ఆసక్తికర చర్చ మొదలైంది. ఇది సినిమా రిలీజ్ డేట్ అయి ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. 2027 ఉగాది పండగను లక్ష్యంగా చేసుకుని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారనే ప్రచారం మొదలైపోయింది. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా 'వారణాసి'. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా దర్శకధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ అడ్వెంచర్ మూవీ ఇది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. అదే సమయంలో ఎప్పుడు విడుదల చేస్తారనే దానిపైనా పెద్ద ఎత్తున చర్చలు జరుపుతున్నాయి. ఈ నేపథ్యంలో వారణాసి వేదికగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై సోషల్ మీడియాలో ఓ న్యూస్ వైరల్ అవుతోంది. వారణాసిలోని మైదాగిన్‌లో 'ఏప్రిల్ 7, 2027' అనే డేట్ తో కొన్ని హోర్డింగ్స్ దర్శనమిచ్చినట్లుగా నెట్టింట కొన్ని ఫోటోలు చక్కర్లు కొడుతున్నాయి. అందులో ఎక్కడా 'వారణాసి' సినిమా పేరు మెన్షన్ చేయలేదు. అటు రాజమౌళి పేరు గానీ, ఇటు మహేష్ బాబు పేరు గానీ లేదు. కాకపోతే ఆ హోర్డింగుల బ్యాగ్రౌండ్ థీమ్ 'వారణాసి' సినిమాతో మ్యాచ్ అవుతుండటంతో.. ఇది మూవీ రిలీజ్ డేట్ అయ్యుంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. టైటిల్ కు తగ్గట్టుగానే అదే నగరంలో ఈ హోర్డింగ్స్ కనిపించడం దీనికి మరింత బలం చేకూరేలా చేసింది. 'వారణాసి' చిత్రాన్ని 2027లోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ప్రభాస్ – సందీప్ రెడ్డి వంగా



'స్పిరిట్' సినిమా విడుదల కోసం 2027 మార్చి 5వ తేదీని ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో వారణాసి సినిమా రిలీజుపై రూమర్స్ పుట్టుకొచ్చాయి. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వచ్చే ఏడాదే థియేటర్లలోకి తీసుకొస్తామని మరోసారి స్పష్టం చేశారు. అందుకే రాజమౌళి ఏప్రిల్ 7వ తేదీని ఖరారు చేశారేమో అని అభిమానులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. హోర్డింగ్స్ పై కనిపిస్తున్న 2027 ఏప్రిల్ 7 బుధవారం ఉగాది పండగను సెలబ్రేట్ చేసుకోనున్నారు. 14న అంబేడ్కర్ జయంతి, 15న శ్రీరామ నవమి ఫెస్టివల్ హాలిడేస్ ఉన్నాయి. దీని ప్రకారం 12 రోజుల థియేట్రికల్ రన్ క్యాష్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది. సినిమా బాగుంటే సమ్మర్ సీజన్ లో మరికొన్ని వారాలు తిరుగుండదు. అవన్నీ ఆలోచించే 'వారణాసి' సినిమాకి ఆ డేట్ ను ఫిక్స్ చేసి ఉంటారనే టాక్ నడుస్తోంది. ఇప్పటికైతే మేకర్స్ సైడ్ నుంచి దీనిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదు. అయితే రాజమౌళి ఏది చేసినా గ్రాండ్ గా ఉంటుంది. ఎక్కడ చూసినా అందరూ దాని గురించే మాట్లాడుకునేలా ప్లాన్ చేస్తుంటారు. 'వారణాసి' టైటిల్ రివీల్ చేయడానికే రామోజీ ఫిల్మ్ సిటీలో అతి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసిన మాస్టర్ మైండ్ జక్కన్న.. రిలీజ్ డేట్ ను అంత ఈజీగా బయటకు పొక్కనిస్తాడా? అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. త్వరలోనే దీనిపై క్లారిటీ ఇస్తారేమో చూడాలి.'వారణాసి' అనేది ఒక గ్లోబ్ ట్రాటింగ్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ. ఇందులో మహేష్ బాబు సరసన ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్స్ పై దాదాపు రూ.1300 కోట్ల భారీ బడ్జెట్ తో కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విజయేంద్ర ప్రసాద్, ఎస్.ఎస్ కాంచి కథ అందిస్తుండగా.. ఎంఎం కీరవాణి సంగీతం సమకూరుస్తున్నారు.

# అల్లు అర్జున్‌కి జోడీగా ప్రభాస్ హీరోయిన్..



'పుష్ప 2'తో పాన్-ఇండియా స్థాయిలో తన క్రేజ్‌ను మరింత పెంచుకున్న అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో భారీ చిత్రంలో బిజీగా ఉన్నాడు. ఆ సినిమా పూర్తయ్యాక తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో మరో పాన్-ఇండియా ప్రాజెక్ట్ ప్రారంభించనున్నాడు. ఈ చిత్రానికి హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ శ్రద్ధా కపూర్‌ను ఎంపిక చేసినట్లు టాలీవుడ్‌లో హాట్ టాక్ వినిపిస్తోంది. ప్రభాస్‌తో 'సాహో'లో నటించి తెలుగులో గుర్తింపు తెచ్చుకున్న శ్రద్ధా, 'స్త్రీ 2'తో ప్రశంసలు అందుకుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో పాన్-ఇండియా మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని నటీనటుల ఎంపిక జరుగుతోంది. 'పుష్ప 2'తో దేశవ్యాప్తంగా అల్లు అర్జున్ క్రేజ్ ఏ స్థాయికి చేరిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాస్ ఇమేజ్‌ను పాన్-ఇండియా స్థాయిలో మరింత బలంగా నిలబెట్టిన ఈ సినిమా తర్వాత బన్నీ చేసే ప్రతి ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం అల్లు అర్జున్ స్టార్ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో ఓ భారీ పాన్-ఇండియా చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ డ్రామా, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ సినిమా బన్నీ కెరీర్‌లోనే మరో మైలురాయిగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యాక అల్లు అర్జున్ మరింత డిఫరెంట్ కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రావాలని ప్లాన్ చేస్తున్నాడట. అదే క్రమంలో అల్లు అర్జున్ ఉ తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌పై అధికారిక ప్రకటన ఇప్పటికే వచ్చి సంచలనం సృష్టించింది. 'ఖైదీ', 'విక్రమ్', 'లియో', 'కూలీ' వంటి సినిమాలతో తనదైన ఇంటెన్స్ నెరేషన్, స్టైలిష్ యాక్షన్‌కు బ్రాండ్‌గా మారిన లోకేష్ కనగరాజ్‌తో బన్నీ చేయబోయే సినిమా పాన్-ఇండియా స్థాయిలో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. ఈ చిత్రం యాక్షన్‌తో పాటు ఎమోషన్‌ను కూడా బలంగా చూపించనున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. లోకేష్ మార్క్ రియలిస్టిక్ టోన్, అల్లు అర్జున్ ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ కలిసి ఓ కొత్త అనుభూతిని అందించనున్నాయని అభిమానులు భావిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్‌లు ఈ ప్రాజెక్ట్‌ను గ్రాండ్ స్కేల్‌లో నిర్మించేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎంపికపై తాజాగా హాట్ టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్‌ను ఫిమేల్ లీడ్‌గా తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని సమాచారం. ప్రభాస్‌తో 'సాహో' సినిమాలో నటించిన శ్రద్ధా కపూర్‌కు తెలుగులో ఇప్పటికే మంచి గుర్తింపు ఉంది. అంతేకాదు, రెండు సంవత్సరాల క్రితం విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో తనదైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న శ్రద్ధా, ఆ సినిమాకు గాను పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. ఆ సినిమా తర్వాత ఆమె చేసే ప్రతి ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పుడు అల్లు అర్జున్ లాంటి పాన్-ఇండియా స్టార్‌తో, లోకేష్ కనగరాజ్ లాంటి దర్శకుడితో సినిమా అంటే ఆమె కెరీర్‌కు కూడా ఇది కీలకమైన అడుగుగా మారనుందని టాక్. పాన్-ఇండియా మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సినిమాలో నటీనటుల ఎంపిక చాలా జాగ్రత్తగా జరుగుతోందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలోనే శ్రద్ధా కపూర్ పేరు పరిశీలనలోకి వచ్చిందని సమాచారం. త్వరలోనే ఈ కాంబినేషన్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. ఏప్రిల్‌లో అల్లు అర్జున్ పుట్టినరోజు ఉండటంతో, ఆ సందర్భంగా అట్లీ సినిమా, లోకేష్ కనగరాజ్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక అప్డేట్స్‌ను మేకర్స్ విడుదల చేసే ఛాన్స్ ఉందని అభిమానులు ఆశిస్తున్నారు. ఒకవేళ శ్రద్ధా కపూర్ పేరు అధికారికంగా కన్ఫర్మ్ అయితే అల్లు అర్జున్ ఉ శ్రద్ధా కపూర్ కాంబో పాన్-ఇండియా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలని సినీ వర్గాలు ఎదురుచూస్తున్నాయి.

# డెనిమ్ డ్రెస్‌లో డయానా పెంటీ అందాలు..



బాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసుకున్న అందాల తార డయానా పెంటీ, నటనతోనే కాకుండా తన అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌తో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. మోడలింగ్ రంగం నుండి వెండితెరకు పరిచయమైన ఈ భామ, 'కాక్ టెయిల్' సినిమాతో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టి, ఆ తర్వాత వరుస అవకాశాలతో తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్‌ను క్రియేట్ చేసుకుంది. సోషల్ మీడియాలో నిరంతరం యాక్టివ్‌గా ఉంటూ తన వ్యక్తిగత మరియు వృత్తిపరమైన విశేషాలను అభిమానులతో పంచుకునే డయానా, తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పోస్ట్ చేసిన కొన్ని ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో ఆమె ధరించిన డెనిమ్ అవుట్‌ఫిట్ ఆమె గ్లామర్‌ను రెట్టింపు చేయడమే కాకుండా, స్టైలిష్ లుక్‌తో అందరినీ మంత్రముగ్ధులను చేస్తోంది. నీలిరంగు డెనిమ్ డ్రెస్‌లో డయానా ఇచ్చిన కిల్లర్ పోజులు చూస్తుంటే, వయసు పెరుగుతున్నా ఆమె అందం ఏమాత్రం తగ్గలేదని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఆ ఫోటోల్లో ఆమె చిరునవ్వు, ఆకర్షణీయమైన కళ్ళు మరియు పర్ఫెక్ట్ ఫిజిక్ నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. ముఖ్యంగా యువత ఈ ఫోటోలను చూసి ఫిదా అయిపోతుండటంతో, లైకులు మరియు షేర్ల వర్షం కురుస్తోంది. డయానా పెంటీ కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ బాలీవుడ్‌లో వైవిధ్యమైన నటిగా పేరు తెచ్చుకుంది. ఆమె స్టైల్ స్టేట్‌మెంట్ ఎప్పుడూ కొత్తగా ఉండటంతో ఫ్యాషన్ ప్రియులు ఆమెను ఒక ఐకాన్‌గా భావిస్తారు. తాజాగా వైరల్ అవుతున్న ఈ డెనిమ్ లుక్ పిక్స్ సెలబ్రిటీల సర్కిల్‌లో కూడా హాట్ టాపిక్‌గా మారాయి. ట్రెండీ వేర్ అయినా, ట్రెడిషనల్ వేర్ అయినా డయానా దేనినైనా ఎంతో హుందాగా క్యారీ చేయగలదని ఈ ఫోటోలు మరోసారి నిరూపించాయి. నెట్టింట వైరల్ అవుతున్న ఈ ఫోటోలు చూసిన వారెవరైనా ఆమె సౌందర్యానికి జోహార్లు అనాల్సిందే. సినిమా అవకాశాల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్న ఈ బ్యూటీ, ఇలాంటి ఫోటోషూట్లతో నిత్యం వార్తల్లో నిలుస్తూ తన ఫాలోయింగ్‌ను మరింత పెంచుకుంటోంది. ఈ డెనిమ్ డ్రెస్ ఫోటోలు ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉండటంతో, డయానా పెంటీ క్రేజ్ సోషల్ మీడియాలో ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. కేవలం గ్లామర్ ప్రపంచానికే పరిమితం కాకుండా, డయానా పెంటీ తనకంటూ ఒక ప్రత్యేకమైన జీవనశైలిని మరియు వ్యక్తిత్వాన్ని అలవర్చుకుని ఇండస్ట్రీలో రాణిస్తోంది. సాధారణంగా సినీ తారలు నిత్యం వెండితెరపై కనిపించాలని ఆరాటపడతారు, కానీ డయానా మాత్రం నాణ్యమైన కథల కోసం ఎంత కాలమైనా వేచి చూసే తత్వాన్ని కలిగి ఉండటం ఆమెలోని పరిణతిని తెలియజేస్తుంది. ఈ క్రమంలోనే ఆమె చేసే ప్రతీ ఫోటోషూట్ వెనుక ఒక ప్రత్యేకమైన థీమ్ మరియు కళాత్మకత కనిపిస్తాయి. తాజాగా ఆమె షేర్ చేసిన డెనిమ్ ఫోటోలు కూడా కేవలం ఫ్యాషన్ కోసం చేసినవి మాత్రమే కాకుండా, ఆధునిక మహిళా సాధికారతను మరియు ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించేలా ఉన్నాయి. ఈ ఫోటోలలో ఆమె కళ్ళలో కనిపించే తీక్షణత, శరీర భాషలో ఉన్న గాంభీర్యం ఆమెను ఇతర హీరోయిన్ల కంటే భిన్నంగా నిలబెడుతున్నాయి. డయానా తన కెరీర్ ఆరంభం నుండి నేటి వరకు ఫిట్‌నెస్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అనుసరిస్తూ ఎంతో మంది యువతులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఆమె ఇచ్చే ఫ్యాషన్ టిప్స్ మరియు మేకప్ చిట్కాలకు విపరీతమైన ఆదరణ ఉంది. ముఖ్యంగా 'లెస్ ఈజ్ మోర్' అనే సూత్రాన్ని నమ్మే ఈ భామ, అతి తక్కువ మేకప్‌తో సహజ సిద్ధమైన అందాన్ని ఎలా ప్రదర్శించవచ్చో తన చిత్రాల ద్వారా నిరూపిస్తుంటుంది.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com